# నే నెందుకు విప్లవవాది నయ్యాను?

రచన: రిచర్డ్ వృమ్ బ్రాండ్

By RICHARD WURMBRAND




469

# Why Am I A Revolutionist

## Telugu Edition

Copyright 2015 Voice Media

info@VM1.global
Web home: www.VM1.global

All rights reserved. No part of the publication may be reproduced, distributed or transmitted in any form or by any means, including photocopying, recording, or other electronic, or mechanical methods, without the prior written permission of the publisher, except in the case of brief quotations embodied in critical reviews and certain other noncommercial uses permitted by copyright law. For permission requests, email the publisher, addressed "Attention: Permission Coordinator," at the address above.

This publication **may not be sold, and is for free distribution** only.

## Why Am I a Revolutionist ?

# "నేనెందుకు విప్లవవాది నయ్యాను ?"

నేనెందుకు విప్లవవాదినయ్యాను ?

ఈ ప్రశ్నకు జవాబు బహటమైనదే. విప్లము ఎంతైనా అవసరము సమాజ స్థాపనమంతా కోటీశ్వరులతో నిండియున్నది. జనాబా అంతయు రెండువర్గములుగా విభజింపబడినది. కలవారి వర్గమైతే సుఖ భోగ భాగ్యాలతో తృళ్ళుచున్నప్పుడు. లేనివారు పస్తులుండి ధనవంతుల ఎంగిలి మెతుకులతో బ్రతుకుచున్నారు. కష్టించి, పడించునంతా పేదవారె యైనను.

శ్వేతజాతివారు విశేశమైన అధికారము గల్గినవారు, ఆలాగుననే సామ్రాజ్యవాదులును, నల్లవారు, గోధుమ, పసుపు, యితర వర్ణము వారు ఉపవాసములుండినను పట్టింపులేదు, వారు, వారి హక్కు ఎన్నతగినవికావు.

లక్షలాది ప్రజలను ప్రపంచయుద్ధాలు పొట్టన పెట్టుకొన్నవి. యిక క్రొత్త యుద్ధము, యిప్పుడున్న పడుచువారి నందరిని మ్రింగి వేయగలదు.

నేడు విద్యార్థులేమి చదవ వలెనో వృద్ధులైన పెద్దలే నిర్ణయిస్తున్నారు. వారు మమ్ములను పరీక్షలతో వేదిస్తున్నారు. వారికి మా కన్న ఎక్కువేమి తెలియదు. మాకు గృహమునందైనను, కళాశాలలయందైనను కర్మాగారములయందైనను, రాష్ట్రమందైనను, మా మాటకేగాని, ఆలోచనకైనగాని విలువే లేదు.

జీవితంలో సంతోషించే వాటిపై పనికిమాలిన నిషేధాలు, అంక్షలు పెట్టినారు. లౌకిక సుఖాల స్వాతంత్ర్యంను నిషాకుషిలను, సమ్మెలను, అల్లరులను నిర్దాక్షిణ్యంగా నిషేదించటమేకాక, కఠిన శిక్షలను విధించినారు, బూజుపట్టిన భావాలికవద్దు మా సంగతి మాకు వదిలివేయవలయును మాకేమి శ్రేయస్కరమో మాకు బాగుగతెలియును.

అవసరమైన కట్టు బాట్లు విప్లవ కారులగుటకు తగిన కారణము చరిత్రలో విప్లవాలు విజయాలు సాదించిన ఫ్రేంచి విప్లవం, అమెరికావిప్లవం, రష్యాలో, చైనాలో క్యూబాలోని సామ్యవాద విప్లవాలు మన ఎదుట విప్లవకారులును. స్థాపకులైన మార్క్సు, లెనిన్, స్టాలిన్, మౌ, కాస్ట్రోగువెరా, మార్క్సు యున్నారు. ఎందరో అమాయకులైన విద్యార్థుల రక్తము చిందిన సంగతి మనము మరవలేము.

మన విప్లవం కూడ విజయం సాదిస్తుంది. విప్లవము సాధించినచో సర్వస్వాతంత్ర్యము లభిస్తుంది. యుద్ధానికి మారుగా ప్రేమకలాపాలు పనిని విధిగాకాక ఆనందముగా చేస్తాము, భావిపౌరులుగా విప్లవ వేదాంతులు చూపిన బాటపై నడచి కృతార్థులమగుదుము.

ఈ ఆదర్శము జీవించడానికి మంచిది. చంపడానికి మంచి ఆదర్శవు సేవలో రాళ్లు రువ్వడం, నష్టపర్చడం జరుగుతుంది. ఈ లాటి సేవలో సకల మానవ సౌభాగ్య కృతులు స్థాపించుటకు బాంబులు నాటుచు, ఘోరిల్ల యుద్ధాలు చేయువారిని మనమభినందిస్తున్నాము.

ఈ లాటి సేవాదర్శనమున నేనుకూడ కొరత చిన్న తోడ్పాటునందిస్తున్నాను. గనుక నేను విప్లవ వాదిని నేనెందుకు గనుక నేను విప్లవ వాదినైతిననడానికి యిది సరియైన జవాబు.

ఈలాటి ప్రశ్న వేరొకటివుంది. దానికి యింక మీరు జవాబుచెప్పలేదు ఈలాటి విప్లవానికి నేనెట్లు తోడ్పడుచు, సాగిస్తున్నాను.

బహు ప్రజలు హింసింపబడుచున్నారు. అన్యాయముగా బాధపడుచున్నారు. నాప్రతి ఘాతము భిన్నమైనది. కొందరి స్వాభావము భిన్నమైనదని అంతగా పట్టించుకోరు మరి కొందరు సంస్కరణ యందునమ్మి సంఘమందు కాలానుకులమైన మార్పులు అపేక్షించుదురు. యితరులు మతాసక్తులు, మరికొందరైతే క్రీస్తు యేసు శిష్యులు, వారుచెప్పున దేమనగా, మన శత్రువులను ప్రేమించవలయును ఒక చెంపపై కొట్టితే వేరొక చెంప త్రిప్పవలెను కీడును ప్రేమతో జయింపవలయును.

నేనీలాటి స్వభావాలతో ఏకీభవించను. అల్ప సంఖ్యాకులైన విప్లవకారుల కోవకు చెందినవాడను కారణాలు మంచివైనను అవి యితరులకు సరిపడకపోవచ్చును. యితరులతో ప్రత్యేకించునది ఏది ? నన్ను విప్లవకారునిగా చేయునదేది ?

నిన్ను నీవు తెలుసుకో !-సోక్రటీస్ వాదన నిన్ను నీవు పరీక్షించుకో మరియొక ఆలోచన కర్త నానుడి నిన్ను నీవు త్యజించుకో ! నీ వ్యక్తిత్వాని మర్చిపో ! అహంకాదను యిది గొప్ప విప్లవకారియైన యేసు క్రీస్తువాక్కు అయితే నిన్ను విప్లవవాదిగా మార్చునదేది ?

జవాబులు పలువిధములు :— మన తల్లిదండ్రులైనందుకు మనము కూడ ఉగ్గు పాలతో అలవర్చుకొన్నది. అమెరికాలో బుట్టిన ఆ పెథకర్ గొప్ప సామాన్యవాద కమ్యూనిష్టు కార్యకర్త ఆలాగె ఆమే తండ్రియు విప్లవము ఒక మానసిక వ్యవస్త. వాతావరణపు ప్రభావము దీనిపై హెచ్చు తన తల్లిదండ్రులు కేథలిక్కులు గనుక కుమారుడు కూడ ఆలాగే ఆ మతమందు నామకరణ పొందును కార్మికుని కుమారుడెట్లు విప్లవ గీతాలు, నినాదాలు తెలుసుకొనునో ఆలాగే ఐశ్వర్యవంతుని కుమారుడు, సుఖభోగ బాగ్యాలతో దాస దాసీలలతో సేవలుపొంది, తను కలవారి పుత్రుడని, దాని కనుగుణంగా తన మనస్తత్వమును వృద్ధిచేసుకొనును.

కొందరు లోకాన్ని పడద్రోయ ప్రయత్నిస్తున్నప్పుడు, మరి వారితోటి వారెందుకు మౌనముగా, పట్టించుకోకయున్నారు నేనెందుకు విప్లవవాదినైతిని ?

వ్యక్తులను విప్లవకారులుగా మార్చేడివారు జీవితములో పొందిన కొన్ని విషాద సంఘటనలు లేక నిరాశకాని ముఖ్యముగ తమకు తెలియకయే జరుగుతుంది యిది నాయందు వర్తిస్తుంది. విప్లవకారులను

"అల్లరులుచేయువారు అన్నట్లు." నేను విప్లవకారిని. ఎందుకనగా మొదట ఏదో ఒకటి నన్ను బహుగ బాధపర్చినది.

ఉదహరణములుచూస్తే-కార్ల్‌మార్క్స్ జీవిత చరిత్రను పరీక్షిస్తే. అతడు క్రైస్తవ కుటుంబము నుండి వచ్చినవాడు. యోహాను సువార్తపై మంచి వ్యాసము వ్రాసినవాడు. (చూడు) Riazonovkarl marx-the man-the fighter-the thinker) అతడు చాల తెలివి తేటలు గలిగినవాడు. ఐనను అత డంతగా రాణించ లేకపోయాడు. కారణము అతడు యూదుడు. అతడు పుట్టింది జర్మనిలో. ఆ కాలమందు జర్మనిలో కుల. మత పట్టింపులుండి యితరులను పైకిరాకుండ అణచివేశాయి. రాగద్వేషాలకు గురియై పై చదువులు చదువలేకపోయాడు. తను పుట్టిన దేశమందే అతడు పౌరసత్వములేని విదేశీయుడైనాడు.

అతడు తననుగూర్చి వ్రాసికొనినదేమనగా ! తీతురోమా సేనాని. యూదుల స్వాతంత్ర సమర మందును క్రూరంగా అణచినాడు నా మాతృదేశాన్ని నాశనముచేయకపోతే నేనితర మాతృదేశాలకు విరోధిని కాకపోదును. "అతడు తన దేశమును గూర్చి చింతించినాడు. తన తండ్రికి వ్రాసిన జాబులు చూస్తే అందులో తన బాధ. సంఘర్షణ. చదువు సంధ్యలపై నిరక్షితగోచరిస్తుంది. ఎక్కడైనను తండ్రికి కుమారుని మీద ప్రేమ శ్రద్ధలేకుండునో అచట కుమారునికి తండ్రి మీద ఎదరింపు. కట్టడలపై. అధికారముపై. మత సంస్థపై. సంఘీక పద్దతులపై తిరుగుబాటు జనించును కార్ల్‌మార్క్స్ కాలమందు మనము చూచినట్లయితే ధనిక వర్గపాలన యుండి. పెత్తందారులు. కర్మాగారాలలో పసిబాలురను బహు కష్టముతో కూడిన పనులను చేయించుచుండిరి. ఈనాటి నిష్ఠురతయె అతని పోరాటానికి నాంది. ఆ కాలమందున్న కొందరు దీన్ని పట్టించుకొనక, లేక దానిని వేరే విధముగా సరిదిద్దడానికి ప్రయత్నిస్తున్న సమయమున క్లార్‌మార్క్స్ దీనిని విప్లవరీతిని మార్చివేయ ప్రయత్నించెను. "ది. కాపిటల్ (The capital) అను పుస్తకమందు ఆతడు క్రైస్తవుడైన లార్డ్ శాష్ట్‌బరి" మరియు యితర కర్మగార పర్యవేక్షకుల. అహింస పద్దతులవలన ఈ వ్యవస్థను మార్చడానికి ప్రయత్నించిన తీరును గూర్చివ్రాసినాడు. క్లార్ మార్క్సును మార్చినదిఏమి ? తననుగూర్చి వ్రాసినాడు తన వ్యక్తిగతపు జీవితపు పరిస్థితి మొదట అతడు యూదుడగుట (యూదుల చరిత్ర అంతయు హింసలతో. బాధలతోకూడినది. వారు అనుభవించిన అన్యాయాలు. అక్రమాలు. పలువురిని విప్లవకారులగుటకు దారి దీసినది) మార్క్స్ తన తండ్రితో ఘర్షణ యివిముఖ్య కారాణాలు. నా జీవితములో ఈలాటి సంగతులేమైన ఉన్నావా ? నన్ను విప్లవవాదిగా రూపుదిద్దుటకు ?

లెనిన్ దృష్టాంతము తీసికొందాము. అతడు కులీనుడు. బాల్యప్రాయమందు అతడు చాలదైవభక్తి గలవాడు. మతమందునిష్ట గలవాడు. యౌవన కాలమందు యౌవనేచ్ఛలు అతని జీవితములో ప్రవేశించ నందున గుడి. దైవమందు శ్రద్ధ తగ్గింపబడెను. ఇది చూచి తండ్రి ఒక మతగురువును సలహా అడిగి నప్పుడు. మతగురువు చెప్పినదేమనగా — కఠినముగా కొరడాలతో శిక్షించుము. ఇది చాటునవుండి విన్న లెనిన్. అప్పుడే తన మెడయందుగల జపమాలను తెంపివేసి. మతమందు. దాని సంబంధమైన వాటియందు గొప్ప అసహ్యత. క్రోధము పెంచుకొనెను. చిన్ననాటి ఆ సంఘటన అతని మతమునకు విరోధిగా

మార్చెను. మతముకన్న వేలాదివేల జబ్బులు, నష్టములు, కోరదగినవని ఒకప్పుడు అతడు రచయిత ఐన మాక్సిము గోర్కీకి వ్రాసినాడు.

వివేకము గలవాడైనను ఈ వాదనను ఒప్పుకొనడు. మతముకన్న రాజపుండు కోరదగినదని ఎవరు అనరు. కాని లెనిన్ తన మానసిక దౌర్బల్యమువలన తనను బయలు పర్చుకొన్నాడు. ఒకవేళ లెనిన్‌గారి తండ్రి వేరొక సూక్ష్మబుద్ధిగల, యౌవనస్థుల సాధక భావాలను గుర్తించిన మత గురువును కలిసికొని యున్నట్లయితే, అతడు మంచి సలహానిచ్చి నడిపిస్తే చరిత్ర వేరుగా నుండెడిది. కాని ఆ తెలివిమాలిన అమతగురువు మాటలే అతనిని మతమునకు, అందుగల సద్భావాలకు బద్ధశత్రువుగా మార్చినవి. లేకున్న అతడు దేవుడున్నడని నమ్మి క్రీస్తుకు విలువనిచ్చి, గుడి, ఆరాధనలకు ప్రాముఖ్యత నిచ్చియుండెడివాడు.

లెనిన్ జీవితమందు మరొక విషాద సంఘటన ఏదనగా :— అతని సహోదరుడు, రాజద్రోహపు కుట్రలో ఉరితీయబడుట. దానితో అతని భవిష్యత్తు పూర్తిగ నాశనమైనది. అతడు తన సంఘములో ముందుకు పోలేకపోయాడు. వారికుటుంబముపై ఒక చెరగని మచ్చఏర్పడ్డది. అతని ఆశయాలకు అడ్డు నిలిచింది. అతనిలోగల వాంఛలు ప్రజానాయకత్వపు భావాన్ని అణగారిపోవడానికి ఆస్కారమైంది. గనుక ఆతడు విప్లవవాది కావల్సి వచ్చింది.

రష్యాదేశపు చక్రవర్తుల నిరంకుశ ప్రభుత్వములో ప్రజాపీడనము హెచ్చుగ నుండెను. ధనిక వర్గమువారు, పెత్తందారులు, భూస్వాములు, రైతులను, కూలీలను, అధిక పన్నులతో, అల్ప వేతనములతో, అణగద్రొక్కు సమయమున విప్లవవాదుల అవసరమెంతయో ఉండెను. కాని లెనిన్ విప్లవకారి కావడానికి ఆ బుద్ధిహీనుడైన మతాధికారి సలహా మరియు తన కుటుంబముపైనున్న నిందయే దోహదము చేసినవి.

రొమేనియాలో సామ్యవాద అధికారము తెచ్చినది లుక్రిల్ పత్రాస్ కాను అనువాడు, అతడు ధనిక వర్గముకు చెందినవాడు. కాని మొదటి ప్రపంచ యుద్ధమందు అతని తండ్రి పాలకులైన జర్మను వారితో ఏకీభవించి, వారి సేవలుచేయడముద్వారా వీరి కుటుంబము దేశద్రోహులుగ పరిగణింపబడి, జర్మనీ ఓడిపోయిన అనంతరమున వీరు సంఘ బహిష్కరణ పొందినారు. అతడు గత్యంతరములేక కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడుగా చేరినాడు. అతని అంతరము బహుదుఃఖ కరము. అతని (కామ్రేడ్) లే అనుచరులు అతనిని హింసించి చంపినారు. ఆతడు మరణించిన చాల సంవత్సరములకు అతని నిందతొలగించి ఆత్మ శాంతి చేసినారు. ఇది నిజముగా బుద్ధిహీనతయే, సామ్యవాదులు నిత్యాత్మను నమ్మరు. వారు అనాత్మ వాదులు. వారి సిద్ధాంతము ప్రకారము మరణమనగా శరీరాత్మల సమూల నాశనము. అట్లయిన మరివారు ఆత్మోద్ధారము చేసినదెవరికి ? ఇది లుక్రివో ప్రత్రాస్ విప్లవవాదియైన తీరు.

ఈ మార్పులు బాహాటముగజరుగలేదు. లెనిన్ స్వలాభానికై విప్లవవాదియై రాజ్యమును పడద్రోయ లేదు. తమకు తెలియకయే మానసిక ఉద్రేకాలకు లోబడి అట్లు మారినాడు. గనుక మీక్రియలను సమర్థించే ముందు మొదట మన ఉద్దేశాలను బాగుగా పరీక్షించుకోవాలి, జ్ఞానవివేచనలతో మనఉద్దేశాలను పరీక్షించుకోవడం శ్రేయస్కరం.

అయోగ్యుడైన సంఘకాపరి వలన లేక క్రైస్తవుని వలన మీకు మతము మీద విసుగు పుట్టిందా! మీ వ్యక్తిగత జీవితములో దారిద్ర్యము, వికారము, అంగలోపము, నిందలాంటి ఆటంకాలుండి మిమ్మను విప్లవాన్ని చేపట్టుటకు ప్రోత్సహించుచున్నవా ?

టిటో కాథోలిక్కు మతస్థుడు. ఆ మతాధికారులు ఆ దేశములోని సస్యశ్యామలమైన భూములను చేపట్టి, సుఖభోగము లనుభవించుటయె టిటో యెరుగును. క్రైస్తవుల యందుగల భక్తుల విషయము, హతసాక్షుల విషయము ఇతనికి తెలియలేదు. ఎందుకనగా దుర్గుణములకు హెచ్చుప్రచార ముండుటవలన, సద్గుణమునకు, సత్ప్రవర్తనమునకు ప్రాధాన్యతలేదు. ఒకనేరముచేసినచో దానికిఅత్యంత ప్రచార ముండును గాని మంచిక్రియలు ఎవరికితెలియవు. మేలుచేసినను, క్రైస్తవభక్తివిషయము హింసింపబడినను (ఆలాగున ఎందరో క్రైస్తవులు సామ్యవాదుల కారాగారాలలో నానాహింసలు బడుచున్నారు) అది గుప్తము గానే వుండును టిటోకు స్వార్థపరులైన మతగురువులే తెలుసును. భక్తులనగా ఆదేవాలయపు పాలరాతి బొమ్మలే కాని జీవించుచున్నవారున్నారని అతనికి తెలియదు.

ఒకనాడు భయంకరమైన ఘడియ అతని జీవితములో వచ్చి ఆతనిని క్లిష్టమైన మనోవికారానికి గురి చేసింది అతడు చిన్ననాట దేవాలయములో పూజారికి సామాగ్రి అందించువాడు. ఒకనాడు అతడు కొద్ది ఆలస్యము చేసినందుకు పూజారి కోపగించి చెంపమీద కొట్టినాడు, ఇది నిజముగా అన్యాయమే. అన్యాయము చేయనివారుండరు. కాని యీలాటి దుస్సంఘటనలు క్లిష్టమైన మనో వికార పరంపరలకు దారితీసి ఆలోచనలేని పనులను చేయిస్తాయి. ఒకవేళ అతనికి విచక్షణవుంటే ఏదోకోపముతో కొట్టినాడని సరిపెట్టు కొని యుండెడివాడు. ఆయన కోపముతో మతము యొక్క విలువను ఈలాటి అన్య చర్యల వలన పాడు కానేరదు. ఈలాటి అల్ప విషయములలో ఒక నిర్ధారణకు రావడము అవివేకము.

వివేకము ఎవరికి సమయస్ఫూర్తిగారాదు. మతప్రతినిధి కావించిన ఆచిన్నపొరబాటు జీవితాంతము క్లిష్టమైన మనస్తత్వ పరిభ్రమణ కలిగించి మతమన్నదానికి సంబంధించిందన్నదానిపై ఒకవిధమైన అయిష్టత కలిగించెను, యదార్థత అయిష్టతలచే బంధింప బడును. మానసిక దౌర్బల్యము విచక్షణకు వైరం, టిటో నాస్తికుడై ఎన్నోవేల వైరులను హతమార్చాడు, అందులో ఎందరో నిర్దోషులు, అలా ఎందుకు చేశాడో అతనికే తెలియదు, ఈ లాగున చేయుటద్వారా కార్మిక వర్గానికి సేవచేయుదునని గట్టిగ నమ్మినాడు, కాని హృదయాంతర్భాగములో గూడుకట్టుకున్న ద్వేషము పగసాధించింది.

నీవెప్పుడైన యిలాటి అన్యాయానకి గురైతివా ? నీ విప్లవవాదానికి అది మూలకారణమా ?

త్రాగుబోతైన తండ్రిని హిట్లర్ చాల ద్వేషించినాడు, చిరుప్రాయమందు తనతలిదండ్రులు అతనిని చాల శిక్షించెడివారు, ఇంటిలో అధికారానికి తండ్రి సూచనగా యున్నందున సకల అధికారములను అతడు ద్వేషించి, తన అధికారాన్ని ప్రేమించెను.

బాలుని రాగద్వేషాలు అభివృద్ధిచెంది, అతనికి తండ్రిపైగలద్వేషము యితరపెద్దలపై, గురువులపై దేశనాయకులపై సమాజముపైగల అభిప్రాయమందు ప్రతిబింబించును, ఇట్లు పోగుచేయబడిన పగను సాధిం

చుటకు సామ్యవాదపార్టీ. బ్లాక్ పంథార్స్, వెదర్ మెన్ లేక యితరమైన విప్లవగుంపులు సహకరించి, పెంపారచేయును.

నీవు ఒకవేళ విచ్ఛిన్నమైన కుటుంబంనుండి వచ్చినవాడవా? ఒక వేళ నీకు చిన్ననాటి నీ తలిదండ్రుల ప్రేమ లభించలేదనుకుంటా అదియే నిన్ను సహజకంటకుడిగా తయారు చేసింది.

ఉద్రేకపూరితమైన ఉద్దేశమే ముందువెనక ఆలోచించకుండా, నీకు తెలియకయే నిన్ను విప్లవకారునిగా చేసినది. నీ పోరాటము సమాజికవ్యవస్థను మంచిచేయుటకని నీవుబాహ్యముగ నమ్మి. నీపోరాటాన్ని నీవు న్యాయమైనదని వాదించవచ్చును, కాని నీవే ఎందుకు విప్లవవాదివి? మరి అధిక సంఖ్యాకు లెందుకు లేరు, దీనికి మానసిక వ్యవస్థ వుంది.

నీవు వర్గపోరాటం సాగించవచ్చు. దానివిషయమై నీవు బాధ నొందవచ్చు కానియదార్థత లేని నీవు ప్రతినిధివి కాలేవు. నీకు విప్లవదృక్పథములుండినను అవలోకనము గ్రుడ్డితనమే కావచ్చును. ఎందుకనగా అది యితర ఆలోచనలను సరియైన దృక్పథముతో చూడనీయదు.

కూపస్థ మండూకమే నీ చందం, నిజాన్ని యితరులవలె అవగాహనము చేసికొనలేవు.

విప్లవ వాదులకు, సమాజము, అధికారుల వర్గము పైనేకాక తమ ఆలోచనలకు వంతపాడని వారిపై కూడ తీవ్రద్వేషముండును.

అందుకే స్టాలిన్ ఎందరో తన సహచరులను (కామ్రేడ్స్) హతమార్చినాడు కమ్యూనిస్టువర్గమందే ఎన్నో తెగలు, శాఖలు బయలునెడలినవి. ఒకరికొకరి మీద ద్వేషం. పగ, అతివాదులని, మితవాదులని దుమ్మెత్తిపోసుకొందురు. వారితో ఏకీభవించనివారిని నాశనముచేయడానికి పూనుకొందురు. చిన్ననాడు లేక యౌవ్వనమందు వారిని కలత పెట్టిన క్రియలే ద్వేషానికి కారణం.

పగ అనునది నీకు తెలియకయే మనోవికారము కలిగించి దుర్మార్గ ప్రణాళికలను రూపొందించి భయంకరమైన అంతమునకు దారితీయును.

అందుకే ఫ్రెంచి విప్లవం పతనమైనది. స్వాతంత్ర్యం. సమానత్వం, సౌభాతృత్వము అది సిద్ధించలేదు. అమెరికా విప్లవంకూడ అనుకున్నట్లు సాధించలేకపోయింది. సామ్యవాద విప్లవాలు కూడ తమ సిద్ధాంతాలను సిద్ధించలేకపోయాయి వారి నినాదమైన "ఆహారం" "సమాధానము" మరియు "స్వాతంత్ర్యం" నిలుపుకోలేదు. పగ ఫలితము నాలుగు సంవత్సరాల అంతర్‌యుద్ధం. ఒక ప్రపంచ యుద్ధము, మరియు చైనాలో ఎడతెగని అంతర్‌యుద్ధములు. యూర పంటకికి దాన్యపు కొట్టుయైన రష్యా దేశము, కెనడా నుండి గోధుమలను దిగుమతిచేసుకొంటుంది. స్వాతంత్ర్యానికిబదులు నిరంకుశత్వం, క్రూరత్వం. దీనిని కృశ్చేవ్, స్టాలిన్ పత్రిక, కూడ ఖండించినారు.

లక్షలాది జర్మనీయులు ధైర్యముగను, నమ్మికతోను తమ ప్రియతమ నాయకుడైన హిట్లర్ భావాలకు అనుగుణంగా తమ ప్రాణాలొద్దినారు. జర్మనిని ఒక గొప్ప అభివృద్ధిగల దేశంగా రూపొందించు

టకు, కాని వారు పోరుబడ్డారు. అలాగుననే రష్యాలో కూడ వేలాది యౌవ్వనులు లెనిన్, స్టాలిన్, ఆ ధర్మలకై త్యాగమర్పించారు. అయినను వారు కలలుకన్న, అపేక్షించిన దేశం వారు సాధించలేకపోయి నారు. వారి త్యాగమిప్పుడు ఎవరు జ్ఞాపకము చేసికొనరు. దానివలన లాభపడి సుఖపడుచున్నవారు సోవి యట్ అధికారులేకాని, దేశం మాత్రంకాదు. వీరు నిత్య జీవితమును నమ్మరు గనుక పరలోక విలువ దాని బహుమానమును వీరు ఎరుగరు.

ఈలాటి దుఃఖకరమైన అనుభవాలలో, మనము యదార్థముగ పరీక్షించుకొన్నట్లయితే, మన విప్లవం ఎదో సత్యాన్వేషణకై కాక మనకు జరిగిన అన్యాయానికి తగిన తీర్పు తియ్యాలని వున్నప్పుడు మన వైఖరి న్యాయమైనట్లు నిరూమింపజాలము.

ఒక యౌవనస్థుడు లేక యౌవనస్తురాలు విప్లవవాదులు కావాలన్నవారు ఆ దేశ చరిత్రను; ఆర్థిక పరిస్థితిని రాజకీయ పరిస్థితిని దాని భూగోళాన్ని బాగుగా చదివి, వారను కుంటున్న సాధక బాధకాలకు పరిష్కారములను కూడ తెలిసికొని, ఆయా కాలములలో ఆయా ఆలోచనలకర్తలు సామ్యవాదులైననేమి, సమాజవాదులైననేమి, క్రైస్తవులైననేమి, యితరమైన వారు చూపించిన, సిద్ధాంతీకరించిన పరిష్కార ములపై చాల తనిఖీ చేయవలయును. దీనికి చాల సమయ మవసరము. యిట్లు పరిశీలించక ఉద్రేకాలకు లోనై క్షణములో నిర్ధారణ చేయునదికాదు. మన భావ ఉద్వేగాలకు వివేకవంతమైన రూపుదిద్దాలి. కష్ట నష్టాలను అవగానము చేయనివాడు తను అన్నదే సరియని భావించి కయ్యానికి దిగును.

పెత్తందారి ప్రభుత్వము దుర్బలమైనది. ఆలాగే ప్రజా ప్రభుత్వమును, మనము ఆదుర్శులముకాదు గనుక ఆదర్శమైన ప్రభుత్వమును స్థాపించలేము. అయిన వున్న వ్యవస్థను పడద్రోయడంద్వార వేరొక (శ్రేష్టమైన సమాజ నిర్మాణానికి రుజువేది)

స్టాలిన్ జారుల నిరంకుశ రాజ్యముకన్న ఏమి తీసిపోలేదు.

జారునికోలస్ II పరిపాలనలో విప్లవవాదులు చెరసాలలో చనిపోయిరి. అయితే స్టాలిన్ తను వ్యతిరేకించిన వారి నందరిని, తన అంతరంగికులను, స్వంత కుటుంబమువారిని సహితము నిర్దాక్షిణ్యంగ చంపినాడు. జర్మనీలో వైమిర్ ప్రజారాజ్యములో చాల అవకతవకలుండినందున కొందరు దృఢముగా వ్యతిరేకించిరి.

మితవాదులను అతివాదులైన నాజీలు దానిని పడద్రోయ యత్నించి, సఫలులైనారు కాని మొదటి కన్న జర్మని స్థితి అతిఘోరంగా తయారైంది వేలాది ప్రజలు, యూదులు విషపు వాయువుతో నిండిన గదులలో త్రోయబడి, మరియు కాల్చబడి చంపబడ్డారు.

జర్మని దేశము అణగద్రొక్కబడి, దాని రాజధాని పట్టణములో ఒక పెద్ద గోడ నిర్మింపబడి ప్రజా జీవితం దుర్భరమైనది.

పెత్తందారుల పరిపాలనలో చెకొస్లోవేకియాలో చాల అసమానతలుండినవి అన్యాయము అక్రమా లుండిన ఆ దేశం స్వాతంత్రంగాను సాంఘిక వ్యవస్థలో చాల అభివృద్ధి గలిగియుండెను కాని సామ్య

వాదస్థితిలో దరిద్రమస్తై వుండడమో కాక పెరిగింది చెకొస్లొవేకియా తటస్థదేశమైంది తనకు తానే మధ్యస్థ పద్ధతు నవలంభించింది తన స్వంత వ్యవహారముకూడ పట్టించుకొనదు ప్రతిధి సోవియట్ దేశమే పరిష్కరించాలి.

ఈలాటి ప్రస్తుత ఉదాహరణలన్ని మనలను హెచ్చరించడములేదా ? గనుక జాగ్రత్తగావుండాలి ఒక సైతాన్ను పారద్రోలితే, దానికన్న భయంకరమైన మరి ఏడు సైతానులను ఆహ్వానించుదామా?

లక్షసాధన కొరకైన నీతి. ఆశకాదు విప్లవాన్ని చేపట్టునట్లు చేయునది మానసిక ఉద్రేకము. మనకు తెలియనిశక్తి మనల నట్లు నడుపుతుంది మన అదుపులోలేని మానసిక శక్తులు మనలను ప్రేరేపిస్తావి చిన్ననాటి లేక యౌవనకాలమందు బాదింపబడిన సంఘటనలను ప్రబావితమై మనము యెట్లు లొంగి పొతాము గోథే యిలా అన్నాడు "త్రోసివేస్తున్నవని నీవు భ్రమ పడుతున్నావు కాని నీవే త్రోసివేయ బడుచున్నావు"(Man glaubf zu Schieben und man wird qeschoben)

రాజకీయ వ్యవస్థలు, నాంఘిక వ్యవస్థలు గురించి నీవు తెలసుకొనడం మంచిదే అది మంచి లక్ష్యం. భావ లోకమాదిరె ఏర్పడవు మురికిపేటలో నుండి భవనములలో నుండి, ఒక భావంరాదు. ప్రతి మానవుడు ఒక స్వతంత్రజీవి. అతనికి ప్రేమించడానికి, ప్రేమించబడడానికి యిష్టం తనకు ఆహారం, తన నాగరీకతకు దోహదం అతడు కోరుకొంటాడు. ఇది అందరికి వర్తిస్తుంది కార్మికునికేమి, ప్రభువుకేమి, నల్లవానికి తెల్లవానికి, యూదులకు, అరబ్బులకు, అందరికి కాని అవకతవకలను సమస్యలను గమనించడంవేరు వాటికి తగు పరిష్కారములు కనుగొనడమువేరు విప్లవం వీటికి చాల సులువైన పరిష్కారము చూపెట్టుతుంది తగిన నినాదాలు చేస్తుంది సుళువుగా అందుబాటులోవున్న నినాదాలు పరిష్కారమిస్తావని నమ్మకములేదు. ఒక భారి వంతెన నిర్మించాలన్న, జెట్ విమానాన్ని తయారు చేయాలన్న సుళువుగా చేయలేము అది పిల్లకాయ ఆటకాదు.

శాస్త్రజ్ఞులు కావాలంటే యిరువది సంవత్సరములు_చదువు, కృషి కావలయును యింకా శాస్త్రజ్ఞులకు ఎన్నియో వందల సంవత్సరములు పట్టినవి. అధునికి అద్భుతాలు కనుగొనుటకు క్రైస్తవులైన మనము విప్లవవాదులము సమాజము సమూలంగామారాలని మన కోరక.

అదే దేవుని రాజ్యముగా రూపొందాలని మన కోరిక
దైవ చిత్తము నెరవేరాలని మన ఆశ, ప్రార్థన

దేవుడు ప్రేమయైయున్నాడని బైబీల్ చెప్పుచున్నది. కాని ప్రేమ అనుపదము సర్వరోగ నివారణౌషదముకాదు.

యుద్ధము కాదు ప్రేమ కావాలి.

విన సొంపుగనున్న నినాదము. కాని సోవియట్ ప్రదాన కార్యదర్శి శ్రీ బ్రెజ్‌నెవ్ 1970 మేడే ప్రదర్శనమునాడు సామ్యవాదనుగూర్చి లోకమంతటితో పోరాటం సాధిస్తామని వెల్లడించినాడు.

దీని అర్థము హంగరీ, చెకొస్లొవెకియా, టిబెట్ ల మాదిరి చేపట్టి, తమ బలవంతపు ప్రభుత్వము రుద్దడమేగదా?

మొదట మోసముతోను భయాందోళనతోను చేపట్టి తర్వాత హింసయుత, అణచివేతలు, మౌ, చీటంగ్ విప్లవ యుద్ధము కావాలని కోరుతున్నాడు.

అగ్రరాజ్యాలకు అణుశక్తులున్నవి. అరబ్ పాలకులు యూదులను సముద్రములో పాలద్రోలడానికి కంకణముకట్టుకున్నారు. యూదులు జర్మనిలో ఘోరాతిఘోరంగా హింసింపబడినారు ఈలాటి బాధ పడిన వారు మణగడానికి యిష్టపడక వారి హక్కులకు పోరాటం సాగిస్తున్నారు.

ప్రేమించండి "చాల మంచిపదమే" ప్రేమ ఏ షరతులమీద? పాశ్చాత యువకులు ప్రేమిస్తా మంటే సామ్యవాద దేశాలు నిరంకుశత్వము సాగించరని పూచి ఏమి? గనుక మనకు ప్రేమ ఎంత అవ సరమో దానికి తోడు మెళకువ, జ్ఞాన భరితమైన విధానాలు శాంతి ప్రయత్నము, సంరక్షణ చర్యలు ఎంతైన అవసరము.

పాపభరితమై సమస్త కల్మషములతో కూడిన మానవ హృదయం ప్రేమ మయ సంఘం నిర్మిం స్తుందన్న సంగతి మంత్ర దండకముకాదు.

మా వాదన వ్యతిరేకమైనదై. అమర్యాదగ నుండవచ్చు. మా తాత తండ్రులు వెనుకబడినవారు, అభివృద్ధి నిరోదులు బూజుపట్టిన పాత బావాలు కలవారైన పామరులెకావచ్చు కాని వారికి ఒక సద్గుణ మున్నది.

వారు ఒక నూతన, జ్ఞానవంతమైన సంతానాన్ని పెంపొందించినారు. వారు కష్టపడి, గొప్ప ప్రయోగశాలలను, విశ్వ విద్యాలయమును నిర్మించినారు. అందున వారు అనభవించనిదేదిలేదు. వారు ప్రభు త్వానికి పన్నులు చెల్లించి, మంచి మార్గములు, బాటలు నిర్మించినారు.

మన ప్రేమ కలాపాలకు, సుఖ సంతోషాలకు వారు నిస్వార్థంగా కష్టించి పెట్టిపోయిన వాటిపై మనము సౌఖ్యం అనుభవించుచున్నాము.

వారి విగ్రహారాదనయే వ్యక్తి పూజకు అస్కారమైనది. ఇప్పుడు మనము, మార్క్స్, స్టాలిన్, కాస్ట్రో, మౌ, గురెరలను పూజించేది మన పూర్వీకులు నేర్పిన భక్తి ప్రభావమె!

చీకటి శక్తులకు మనము అస్మారకస్థితిలో లొంగిపోయాము. నాజీల పిడకలలో నుండి జర్మనీ మేల్కొనేవరకూ చాల మించిపోయింది, వారు రక్తముతో మలినులైనారు రష్యా దేశస్థులు దిగ్భ్రాంతి చెందినారు, స్టాలిన్ యొక్క హత్యాపరోణములు కృశ్చేవ్ వెల్లడించినప్పుడు, అంతకు పూర్వము వారు అతనిని గొప్ప జ్ఞానియనియు జాతిపితాయని జాతి సూర్యుడని అతనిని గౌరవించి యుండిరి.

అన్యాయాలకు విరుద్ధమైన పోరాటం సాగించుచున్నావు నీ పోరాటం మంచి లక్షసాధనకు కాదని పిస్తుంది నీవే అన్యాయస్థుడవు కొద్ది వెనుకకు చూచుకో! ఎన్నిమారులు నీ తల్లిని దుఃఖపెట్టినావో

నీ తండ్రిని బాధించినావో, నిన్ను ప్రేమించువారినెట్లు అలక్షము చేసినావో, ఎందరియెడల తప్పితము చేసితివో, నీ ప్రవర్తననే యింత దాగులతో నిండియున్నప్పుడు, నీవు లోకాన్ని ఏలాగున బాగుచేయ గలవు. మన సొంత కుటుంబాలనే సంతోషపెట్టలేని మనం లోకాన్ని ఎట్లు మంచి మార్గములో నడిపించ గలము.

రక్షక సంస్థ క్రూరంగా అణచివేస్తుందని ఆరోపిస్తాము కాని మన క్రూరత్వం మాటేమిటి ? మీరు పూజించువారైన నాయకులు, స్వాతంత్ర్యంపై ఎట్లు అభిప్రాయపడుచున్నారు. "న్యూడెమక్రసీ" అను పుస్తకములో మావో ఇట్లు వ్రాస్తున్నాడు. "ఎవరైనా సామ్యవాదాన్ని వ్యతిరేకించడానికి సిద్ధులైతే వారు ప్రజలచే చీల్చబడుటకు సంసిద్ధులు కావాలి."

దీనికి మీరు సిద్ధపడకపోతే మీరు సామ్యవాదాన్ని ఎదురించడము తగదు. సామ్యవాద వ్యతిరేకులకు నా చిన్న సలహా, సాయుధ అణచివేత, క్రూరత్వం యిందులో గోచరిస్తుందికదా? ఇతర దేశములో వుండి కూడ మావో పార్టీలో చేరడానికి మనకు స్వాతంత్రముఉంది. కాని ఎర్ర చైనాలోవుండి మావోను వ్యతిరేకించితే చీల్చి చెండాడి వేస్తారు. గనుక మన ఆరోపణ సరియైనదేనా ?

విప్లవం సాదిస్తే మన శత్రువులనందరిని తుడిచివేయాలి. లేకున్న మన విప్లవం విజయం సాధించదు. కాని ఫ్రేంచి, రష్యా విప్లవాలు యిట్లు చేసి రక్త దాహంతో ఎందరినో హతమార్చినవి.

ఉదా:- స్టాలిన్. మరియు మావో. తమ అంతరంగిక సహచరులైన ట్రోస్కీ—లిన్—ఐ. చోయితరులను రూపుమాపడమే ! తుపాకి గొట్టం నుండి అధికారం వచ్చును అని ఎర్రపుస్తకములో వ్రాసినవారినెట్లు పూజింతుము ?

అట్లయితే చికాగో పట్టణములోనున్న గజ దొంగలు మంచి తార్కాణములు, అధిక తుపాకులున్న వారి వద్ద అధికారము, శక్తి వున్నదని మనము నమ్ముచున్నాము.

అధికారము నల్లనైనదేమి, తెల్లనైనదేమి కాకుండా మేధావులైన వారి వద్ద, జ్ఞానులై ప్రేమగలవారై సమాజిక సమస్యలను మిగుల శ్రద్ధతో పరిష్కరించుట చాల శ్రేయస్కరము. వ్యక్తిగత ఉద్దేశాలు చాల మట్టుకు అజ్ఞానంగా మనలను విప్లవాదులుగా చేస్తాయి. సమాజాన్ని కలవరపెట్టుతాము. కాని మనలో మనము కలవరపాటు చెందినాము.

విప్లవవాదికాక మరేమి కాడానికి గత్యంతరమేమి?

అన్యాయాలతో అక్రమాలతో నిండివున్న సంఘములో నిగ్రహించుకొని సరిపెట్టుకొని తనకు సరియైనదని తోచినది చేస్తూ కాలంగడపటమా? అట్లు చేయడమేకాక మరేమీచేయాలి? దీనికి జవాబు నీ అంతరాత్మనే యిస్తుంది.

నీలో అజ్ఞాత శక్తి వుండి నిన్ను మోసపుచ్చి నిన్ను విప్లవానికి దించిన శక్తివలనే వేరొక దివ్యమైన శక్తి వుంది. అదే దైవ స్వరం. నిన్ను సృష్టించిన దేవుని స్వరము నీతో మనవి చేసుకొనును.

నీకై విశ్రాంతి, శాంతి, సమాధానము, ధ్యానము, ప్రయోజనకరమైన జీవితం, నిత్యానందము, నిత్యజీవము, రక్షణ, సమకూర్చును.

మనము క్రైస్తవులము కావలెనా? దీనికి మొదటి జవాబు క్రైస్తవ సంఘము అయుక్తమైనది. సంఘమేమి చెప్పలేకపోతుంది. మరి విప్లవకారులమైనా మీకు మత గురువులు కూడ మన పక్షముండి వాదిస్తున్నారుగదా? పలుమారు మనతో ఏకీభవించి పోరాడుచున్నారు. సంఘం ఈ లాటి అదివాదుల వల్లనే యుక్తమైంది. గురువులు వారి సందేశముగాదు మనదే ప్రచారముచేస్తారు.

నాకు మత గురువుల, పూజారుల విషయము బాగుగా తెలియును. సంఘ చరిత్ర విపులంగా చదివి నాను. మత గురువు లెప్పుడు అధికారపక్షమున నుండుట గమనించినాను. బానిసలుగలవారిని. భూస్వాము లను, రాజులను, చక్రవర్తులను వారు స్తోత్రముచేయుచు వారి విశ్వాసమును భలమైన రాజులపై మార్చుచు, పెత్తందారుల ముఖఃస్తుతి చేయుచుండిరి.

సామ్యవాద రాజ్యాలలో నాస్తికులైన అధికారులను బలపరుస్తు, తమ తోడి మత గురువులు తమ దేవునికై, మతమునకై, చెరసాలలో హింసింపబడుచున్నను వీరు ఖాతరుచేయరు. మత గురువులేగదా యేసుక్రీస్తును సిలువ వేయించింది.

కొందరు మత గురువులు మన పక్షముననున్నారు. గనుక వారి విషయం జాగ్రత్త. నీవు భావి నాయకుడవై అధికారమును చేజిక్కించువాడవని వారి నమ్మకము. ప్రమాణపూర్వకంగాసేవించు యజ మానినే అప్పగింప వెరువనప్పుడు నిన్నుకూడ అట్లే అప్పగింతురు. నీవు బలహీనుడవై, ఓడిపోయి నప్పుడు నిన్ను వదలుదురు. నీవు వారిని అవసరాలకే ఉపయోగించుకోవాలి. కాని నమ్మి, విశ్వసిస్తే నట్టేట ముంచుతారు. క్రైస్తవ దృక్పదంతోను, విప్లవ దృక్పదంతోను చూచిన వారు, సరిపడరు.

అప్రయోజకులైన కొందరు మత గురువులవలన సంఘం అయుక్తమైనది కాజాలదు. కొద్ది కాల ములో జీవించి మటుమాయమయె మానవుని చర వలన సంఘము అయుక్తమయినదని స్థాపించుట తగదు.

నాస్తికు లన్నట్లు మనము ఘన పదార్థము. చనిపోతే సర్వ నాశనమయిపోయి పంచభూముతలో కలసిపోతే, మరి మన విప్లవాలతో సుందరమయిన సమాజ నిర్మాణము దండుగే. ఉరి కంభమెక్కిన వానికి రాజభోజన విందు అన్నట్లు !

న్యాయము, పుష్కలత, ప్రేమవున్న సమాజములో జీవించుటం నా కోరిక. దీనివలన జీవితానికి గొప్ప విలువ గలుగుతుంది. జీవితం సుఖమయమగు సమయములోనే అంతా వస్తుంది. ఔషదాలవలన జీవన పరిధి పెరుగుతుంది. చావును ఎగవేయడం వలన నాకు జీవితం పట్ల శ్రద్ధ సూచిస్తుంది. అయిన మృత్యువును ఆపలేము.

విప్లవం నిమిత్తము నేను అకాలమరణము చెందవచ్చు. ఎందరో విప్లవకారులు చంపబడ్డారు. నేనుండకపోవచ్చు. నా లక్ష్యము సరియైనదో చూడలేను. నా త్యాగము సుస్థిర శోభామయ సమాజము

నిర్మించినదో లేదో నాకు తెలియదు. వేలాది జర్మని నాజీల త్యాగము నిరర్థకమయినది. నా పట్ల కూడ అలాగే జరుగవచ్చు. మంచి సమాజము నిర్మింపబడితేనే నది అనుభవించవనెను. ఇతరులు అనుభవిస్తున్నారని చూచి తృప్తి పడలెను.

క్రీస్తు నిత్యజీవము ప్రసాదించునని, దేవుని సంఘం బోధిస్తుంది. ఈ బోధను నిరూపిస్తె భూలోకములో దీనికన్న యుక్తమైనదేదివుండదు. దాని స్థితిగతులెల్లున్నను. మతగురువు లెటువంటివారైనను, నిత్యజీవముగలదని క్రైస్తవులు గాఢంగా నమ్ముచున్నారు. చాపైతే మేలు యిహ లోకమునుండి వెళ్ళుట శ్రేయస్కరం. అనే వారి నినాదాలు. ఆంగ్లకవియైన షెక్స్‌పియర్ అన్నదానికి యిది పూర్తిగా బిన్నం.

"మృత్యువు భయంకరమైనది. మృత్యువుయొక్క భయంముందు యిహలోక బాధలు స్వర్గమయం అనిప్రాస్తాడు. క్రైస్తవులందరు మరణాన్ని లాభకరమని ఎందుకు తలస్తారు. మొదటిగా వారు కేవలము ఘన పదార్థము కాదని నమ్ముదురు. వారికి అక్షయ, ఆత్మవుండి క్షయమైన శరీరములో అది తాత్కాలికముగ నివసించి, తర్వాత పరమునకేగించునని గట్టి నమ్మకం. పెట్టెలో పెట్టిన విలువైన ముత్యము లాంటిది ఆత్మ.

మానవునికి శరిరమేకాక ఆత్మవున్న సత్యానికి హేతువేమి ? దీనికి ఒక కారణంఉంది నిమ్మళంగా వినండి. మానవ శరీరము తృప్తిచెందడానికి నాలుగు మూల వస్తువులు అవసరము.

ఆహారము, దుస్తులు, విశ్రాంతి, యుక్తవయస్సులో జోడు (భార్య-లేక భర్త) యివి వుంటే అతని శరీరానికేమి కొదువలేదు. ఈవన్ని పుష్కలంగావుంటే, తృప్తికబుగుతుంది.

కాని కొందరు కోటీశ్వరులు అధిక వ్యాకులముతో ఆత్మ హత్యచేసుకున్నట్లు మనము చూస్తున్నాము వారికి వ్యాకులత ఎందుకు ? వారి శరీరాలకైతే అవసరమైనవి అధికంగా లభించినవి.

కోటీశ్వరులకు శరీరము మాత్రమేకాదు వారికి ఆత్మకూడవుంది. శరీరము సఖ భోగాలతో తృప్తి పడుచున్నను, వారి ఆత్మ అధిక విచారానికి గురిఅగుచున్నది.

వేరొక పైపుచూస్తే, కారాగారాలలో బందిలైన వారిని చూడండి. వారి న్యాయమైన ఉద్దేశాలకై వారు పడుచున్న శిక్ష, మత, జాతీయ, రాజకీయ, ఖైదీలు హింసింపబడినను ఆనందంగా వుంటున్నారు. వారు చెరసాలలో సంఖ్యల్లతో బందింపబడినను, బాదింపబడినను, ఉత్సాహముగా పాటలు పాడుచున్నారు. వారి శరీరం తృప్తిచెందుచున్నదా ? లేదు.

అది ఆకలితోను, దెబ్బలతోను, చలితోను బాధింపబడుచున్నది. వారి భార్యలు వారి వద్దలేరు. వారికికూడ ఆత్మవుంది. అది ఆనందపరవశతతో మైమరచి, శరీరానికి సంబంధములేకుండావుంది. ఆత్మకు ఏలాటి బంధనలులేవు. అది స్వేచ్ఛగా విహరించునది.

ఆత్మ స్వేచ్ఛావస్తువైనప్పుడు, శరీరముతోబాటు ఆత్మ నశిస్తుందని ఎట్లునమ్మడం ? ఆత్మయొక్క మార్గమేవేరు ? శరీరాన్ని యిది నడిపించును.

మానసిక ఉద్దేశాలనుబట్టి మానవుడు ఆత్మహత్య చేసుకొనును. అనగా ఆత్మ, శరీరాన్ని చంపగలదు. చంపి విముక్తిపొందగల సామర్థ్యముంది. నీకు నిత్యముండు ఆత్మవుంది. పెద్ద పాత్రలోనిదంతా చిన్న పాత్రలో పోయలేమో? ఈ దుర్బలమైన శరీరము, మహనీయమైన ఆత్మనెట్లు భరించగలదు. తాత్కాలికంగావుండి నశించు శరీరము నిత్యమైన ఆత్మకెట్లు అలవాలమవును? నా శరీరము ఆత్మను కలిగియుండజాలదు. నా శరీరము తన అక్కరలను తీర్చుకొనడానికే ఆరాటపడును. శరీరము అవసరతలనే తీర్చుకొనునప్పుడు, మరి విశ్వపరిజ్ఞానమెందుకు ప్రపంచము అపారమైనదో కాదో యని జ్ఞానపరిశోదనెందుకు, కులమతం, వేదాంతము, నాస్తికత్వమనునవి శరీరానికి సంభందించినవికావు. అయినను వీటిపై ప్రబావితమవడమును, మన అవయాలెట్లు పనిచేయునో యివి చెప్పజాలవుగదా? యిదంతా నా ఆత్మ యొక్క ఉబలాటం, అన్వేషణ. ఎందుకనగా వీటిని మించిన అంతస్తుపై వుంది. ఆత్మ, ఆకాశము, సమయము, మరణముకన్న మించియున్నది.

నీవు నిత్యుడవు. క్రైస్తవ సంఘము యిచ్చిన మొదటి సందేశము. గనుక క్రైస్తవ సంఘం తప్పక యుక్తమైనదే।

విప్లవవాది ఆదర్శనకైపడు ఆతురత మాయమైపోవును. మనయందు నిత్యత్వమున్నది. నిత్యసేవలున్నవి. జీవశాస్త్ర కాలనిర్ణయ పట్టి ప్రకారము ప్రసవానికి తొమ్మది నెలలు, గ్రుడ్డునుండి పిల్లరాడానికి మూడు వారాలు, పక్షి ఎగరడానికి సమయం, ఇది దేవుని కాలనిర్ణయపట్టి. దీనికి మార్పులేదు. ఇది నిత్యముండును. ఒక క్షణం ఆగండి, నేను దేవుని సంగతి ఉచ్చరించినానని నీ వనవచ్చును ఈలాటి బూజుపట్టిన పాత విషయాలు నా దగ్గరకుతేవద్దు. దేవుడు లేడు, ఒకరి నిరూపణలేకయే, పదార్థ అభివృద్ధివలన సమస్తము సంభవించునని నీ వనవచ్చు. దీనిని నేను ఒక సంగతితో ఎదిరించదలిచాను.

మూఢ నమ్మకాల కాలమిక లేదు. విజ్ఞాన యుగమందు మనమున్నాము. విజ్ఞాన మంత గణితశాస్త్రములతోను లెక్కల పట్టీలతోను భరితమైయున్నది. దేవుడున్నాడని నేను గణితశాస్త్ర పట్టికతో నిరూపించగలను. మానవ శరీరమె చూడండి. అవయవయాల నిర్ణీతకాలమందు వాటిపనులు సక్రమముగా జరుగును.

ఒకవేళ యివన్ని తమకు తామె సంభవించినచో దీనియింతటి రూపక విపరీతము మరొకటి యుండదు. గాన పరమజ్ఞానియైన సృష్టికర్తయున్నాడని ప్రసిద్ధ శాస్త్రవేత్త జార్జిగాలుప్ అన్నాడు.

మన మిప్పుడు విజ్ఞాన చర్చలో వున్నందుకు ఒక మహా విజ్ఞాని, తన సూత్రాలపై ప్రపంచ ప్రతి సూత్రమాధారపడియున్నది. అతడి ఐయిన్స్టీన్, తన పుస్తకములో యిలాగు వ్రాసినాడు. యూదయ మతము నుండి మతగురువులును, ప్రవక్తలును, మినహాంచి, క్రీస్తు భోదించిన క్రైస్తవ మతమును మానవులు స్వీకరిస్తే, సమస్త కీడులనుండి తప్పించేది, ఆ మతమేగనుక మానవులంతా, సకల మానవ మతమైన దీని విజయానికై పాటుపడవలెను. (The world as I see it). పోల్చుకుంటే ఐన్‌స్టయిన్ ముందు మనమంతా పిల్లలమే. మార్క్సిజం శాస్త్రీయ సమాజవాదాన్ని బలపర్చి, దానిని తేటపర్చినప్పుడు, ఐయిన్స్టయిన్ దేవుని వునికి విషయం దృఢపర్చు సూత్రంబట్టి, దేవుడున్నాడని నమ్ముదాము.

మరల మన దృక్పధము మారుతుంది. మనకు సమస్త సమస్యల పరిష్కారము కనుగొననవసరము లేదు. సర్వసృష్టికర్త ఉన్నప్పుడు ఆయన మనకు తండ్రి. ఆయనను ఇదివరకు నమ్మక మనము పాపము చేసినాము. మనలను ఏ ఉద్దేశము నిమిత్తము ఆయన సృష్టించినాడో మనపట్ల ఆయనకుగల ఉద్దేశమేమిటో తెలుసుకొనలేదు. ఆయన ఆజ్ఞలు బైబిలు గ్రంధమందు వ్రాయబడి ఉన్నవి. "నీ దేవుడని, నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ బలముతోను ప్రేమింపవలెను."

మరియు "నిన్నువలె నీ పొరుగువాన్ని ప్రేమింపవలెను." మనము వీటిని చేయలేదు. మతహీనులమై యుంటిమి. ఏ మానవున్నిగాని మన పొరుగు వానిగా భావింపలేదు. మన తల్లిదండ్రుల మనసులు బాధపర్చితిమి. మన నిమిత్తము వారు సిగ్గుపడునట్లు చేసితిమి. మనము స్వార్థపరులమై, దుర్మార్గతలో నిండి యున్నాము. అయినను దేవుడు మన తండ్రి. పాపము చేసినచో తండ్రి కుమారుని మృత్యువును కోరడు. కుమారుడు మనస్సు మార్చుకొని, బాగుపడుటె తండ్రి కోరిక.

ప్రతి మానవునిలో బదిలిచేయు మానసిక యంత్రాంగమున్నది. మనలను విస్మరించి, ప్రేమించని తండ్రిపైగల ఆగ్రహమును, మనలను మానసికంగా నొప్పించిన పూజారిపైగల క్రోధమును మనము అగ్ర జాతి వారిపైన, ఉన్నతస్థితిగలవారిపైన, మళ్ళించినట్లే ఆ యంత్రాంగము ప్రేమనుకూడ రవాణా చేస్తుంది. మన యిష్టులపై దేవుని స్థితిని వాడుకొంటాడు. మనము మత, ధర్మ నియమాలను ఉల్లంఘించినాము.

నైతికంగా పతనమైనాము. మన ఏకాంత సమయాల్లో మనము దోషులమని ఒప్పుకోవలయును. మన అపరాధాలను కూడ యితరులపై నెట్టడమా ? పురాతన కాలమందు, వారి పాపములు మోయడానికి బలిమేక యుండెడిది. మనము కలతపర్చు మానసిక ఉద్వేగాలను రాజత్వము మీదను, నిరంకుశ వర్గము మీదను, సామ్రాజ్య తత్వాల మీదను, అతివాదులపైన, మితవాదుల మీదను, బలి పశువుపై వేసినట్లు వేస్తాము.

కాని మన పాపఅపరాదములను అట్లే బలిమేకపై మారుస్తే ? యేసుక్రీస్తుభూమిపై గొప్ప విప్లవాధిపతిగా వెలసిల్లినాడు. మన హృదయముననే గొప్ప విప్లవము చెలరేగించు మార్గము చూపినాడు. ఆత్మీయ కన్ను గలవారందరు ఆయనను దివినుండి భువికి వచ్చిన దేవుని కుమారుడని గుర్తెరిగినారు. సృష్టికర్తయైన దేవుడే మానవరూపములో వచ్చినాడు. మానవుల పాపమును తనపైన వేసుకొనినాడు. మనయందలి బదిలిచేయు శక్తిని ఉపయోగింపుమని తెలిపి, దైవకుమారుడు మీ పాపయావత్తంతా భరించినాడు. వాటిని సంతోషంగా స్వీకరించినాడు. నిరపరాధియైనను, మన పాపములకై పాపిగ సిలువపై చనిపోయినాడు. న్యాయమూర్తి చనిపోవడం ద్వార మనకు పాపవిమోచనము కలిగింది.

పాపభారమేమిలేక, గొల్గొతయందు చిందింపబడిన రక్తము ద్వారా శుద్ధినొందినవారమై సమస్తమును నూతనముగా వీక్షిస్తాము.

మన సృష్టికర్తను ప్రేమిస్తాము. ఆయినకు మనపట్లగల ఉద్దేశము మనము పూర్తిగ తెలుసుకొనకున్నను, మేము మానవులందరిని ప్రేమిస్తాము. మేము క్రీస్తును ప్రేమిస్తాము. పీడించువారన్నను, కంటకులన్నను, మాకు జాలి. బలత్కారమును మేము విసర్జిస్తాము. ప్రేమలో కొంత బలత్కారము లేక

పోలేదు. గజదొంగ బారినుండి బాలికను తప్పించడానికి బలప్రయోగ మవసరమైనట్లు, కాని గజదొంగను కూడ ప్రేమిస్తాము. సాధ్యమయితే అతని చెడు మార్గమునుండి తప్పించడానికి ప్రయత్నిస్తాము. సాంఘిక దురాచారాలను సరిచేయడానికి శాయశక్తుల కృషిచేస్తాము.

రక్షకభటులంటే బలత్కారులు, క్రూరులు కారు. కొందరు మాతోటి క్రైస్తవ సహోదరులు. తెలివిగలవాడు రక్షకభటులను నిందించడు. వారివస్తువులు, (మోటారుకార్పు) పోయినచో పిర్యాదుచేయును. విప్లవవాదులు సహితము వారి సహాయము కోరుతారు.

క్రీస్తు మనలనుమార్చి మనలనురక్షించును. క్రీస్తుపునరుద్ధానుడైనాడు. యెమ్‌సెల్‌యను రోమా చరిత్ర కారుడు క్రీస్తు పునరుద్ధానము పురాతన చరిత్రలో నిరూపించబడిన సత్యము యని అనినాడు. క్రీస్తు పునరుద్ధానము వలన మనము తెలుసుకొనునదేమనగా, దేవుడు క్రీస్తుయొక్క బలిని స్వీకరించినాడు. ఆయనలో విశ్వాసముంచుటద్వారా మనము రక్షింప బడుదుము.

మనకు యితరులపై అసూయ ద్వేషాలు లేకుంటే ప్రపంచము చాలసొగసుగా కనిపిస్తుంది. అంతా మన మేలుకోరి సేవలు చేయడానికి వున్నప్పుడు మనము ఆనందంగా వాటిని స్వీకరించి తిరిగి సేవలుచేయ డానికి యిష్టపతుతాము.

ప్రేమవలన సమాజము మార్పుజెందుతుంది. అమెరికా, స్వేచ్ఛాప్రపంచపు యితరదేశాలలో చాల దుర్మార్గత వుంది. కాని దాసత్వము, బాలుర కూలిపోయి కార్మికుల స్థితిగతులు పూర్వంకన్న మెరుగుపడినవి. మానవ పురోగతి మెల్లగా జరుగుతుంది. ప్రేమను అవలంభించిన యెడల పురోగవృద్ధి చురుకుగా సాగుతుంది. ప్రేమను వృద్ధిచేస్తే పురోగతి అధికంగా, త్వరగా వృద్ధి జెందుతుంది.

పాపులైన మనుష్యుల మీద మాకు నిరీక్షణ లేదు. చక్కని సమాజమును, సామ్యవాదులైనేమి యితరులైనేమి నిర్మిస్తారని నమ్మకములేదు. యేసుక్రీస్తు రాకడకై ఎదిరిచూచెదము. దేవుని రాజ్యమును స్థాపిస్తానని మనకు వాగ్దానము చేసినాడు. దేవుని రాజ్యము నీతి న్యాయములతోను, సత్యముతోను, మరియు ప్రేమతోను నిండియుండును. ఆ రాజ్యస్థాపనకై నిత్యము కృషిచేయుచు సిద్ధపర్చుచున్నాము.

మిమ్మును విప్లవవాదులుగా రెచ్చగొట్టిన సంగతులను క్షమించి మర్చిపొండి. నిత్యము నిలిచే క్రైస్తవ ప్రేమసేనలో చేరండి.

బైబిల్ దేవుని వాక్యమని యేసుక్రీస్తు చెప్పినాడు. నీవు ఆయనలో ఏకమైతే, నీ మాటకు విలువ వస్తుంది. యేసు క్రీస్తు మనస్సుతో ఏకీభవించండి. అప్పుడు మీరు విప్లవ వాదుల ప్రసంగము లేమిటో తెలసికొనెదరు.

ఒక యువక సన్యాసి గుక్కతిప్పకుండా మతముపై ఏకదాటిగా భోదించుట ముదుసలి సన్యాసి విని, అతడు చాలించిన తర్వాత యిలా అన్నాడు. నీవు చాల అదృష్టవంతుడవు. నీకు గల వాక్చాతుర్యము మాలో ఎవరికీ లేదు. మేము మాట్లాడకముందు చాల ఆలోచించవలసి వుంటుంది. కాని నీవట్లుకాక

అనాలోచితంగా మాట్లాడదం నిజంగా ఒక వరమే! అట్లే విప్లవ వాదుల ప్రసంగములునూ, వట్టి గాలి మాటలే!

నీవేదైన మాట్లాడకముందు యిక సంపూర్ణంగా ఆలోచిస్తావు. వియత్నాం సంగతి తీసుకొందాము. ఎర్రచైనా టిబెట్‌ను ఆక్రమించినప్పుడు, అమెరికా జోక్యము కలిగించుకోలేదు. అక్కడ అధిక ప్రాణ నష్టం. క్రూరహింసలు జరిగినవి. రష్యాచే జేకోస్లోవేకియా తీసుకొనబడినప్పుడుకూడ అమెరికా జోక్యము తీసికొనలేదు. యిప్పుడది అణచబడినది. బ్రిటిష్‌ప్రభుత్వము బైయఫ్రాను సమూలనాశనము చేయునప్పుడు కూడ ఏలాటి అభ్యంతరము తెలుపలేదు.

వియత్నాంలో అమెరికా జోక్యము చాల చిక్కులతో కూడినది. పాపభరితమైన ఈ ప్రపంచములో యీలాటి ఘటిల సమస్యలు కోకొల్లలు. అక్కడ మితిమీరిన జారత్వము, దుర్నీతియు ప్రబలి స్వలాభము క్రూరమైన కృత్యములు గావింపబడి అమాయిక జనవధ జరుగుతుంది.

అమెరికాలో భక్తులున్నారు. ఘోర నేరస్తులున్నారు. దుర్మార్గుల నందరిని సైన్యములో చేరుస్తే, వీధులలో చేసే సైరావిహారమే యుద్ధభూమియందు చేస్తారు. మరి అమెరికా, వియత్నాం నుండి తొలిగితే? సామ్యవాదులు రక్తపాతము జరుపించక మానరు. రక్తము రుచిచూచిన వెరెట్లయినను అమాయకుల రక్తము ప్రవహింపచేస్తారు. యిది పద్ధతి. ఎక్కడైతే వారి ప్రభుత్వము అధికారములోనికి వచ్చినదో, అచ్చట దౌర్జన్యాలు, హింసలు మితిమీరి యుద్ధమందు అఘాయిత్యాలు చేసిన యుద్ధఖైదీలకు న్యాయస్థాన మందు నేరారోపణము లేదు. యిక వూహించండి స్వేచ్ఛను. మన విచారణలను, తలంపులను న్యాయ సమ్మతము చేయడానికి దేవుడు మనకు మెదడునిచ్చి ఉపయోగించుమన్నాడు.

సమస్యలు నినాదాలవలన పరిష్కారము కావు. "విజయము కొరకు పోరాడండి" వియత్నాం నుండి వెళ్లిపొండి. ఈ నినాదాలు పరిష్కారాన్ని సూచించవు. యింక స్థితి అధ్వానంగా తయారైతుంది. రక్తపాతం, సామ్యవాదుల హింసకాండకు హద్దులుండవు.

నినాదాలవల్ల పరిష్కారము కాకపోగా స్థితియింకా దిగజారిపోతుంది. ఈ పాపలోకములో పాపు లున్నంతవరకు యిదేగతి!

హిందూదేశచరిత్ర చూచినట్లయితే, ఇండియా బ్రిటిష్‌వారి పాలనలో నుండెను. బ్రిటిష్ పాలనలో చాల ఘోరాలు, అన్యాయాలు జరిగినవి.

యితరదేశాలవలే బ్రిటిష్ దేశమంతా భక్తులు, పరిశుద్ధులు లేరు. కాని వారి తప్పిదములను పాఠశాలలు కట్టించి వైద్యశాలలను, అనాధాశ్రమములను నిర్మించి, సేవచేసి కొంతవరకు సమర్థించు కొన్నారు. అయినను వారి పాలనలో హింస, పీడ, క్రూరత్వముండెనని ఆరోపణలుండెను. ఇండియా పోరాడి స్వాతంత్ర్యాన్ని సంపాదించింది. స్వాతంత్ర్యాన్ని సంపాదించినంత మాత్రాన్నే సరిపోదు. సంరక్షించుకోవాలి.

మతకలహాల పేరిట హింసాకాండ జరిగి, ఎంలో రక్తపాతము జరిగి ప్రాణ నష్టమైనది. బ్రిటిష్ పాలన యందుకూడ యింతగా జరుగలేదనుకుంటాను.

తర్వాత భారతదేశములో చీలికలు, పాకిస్తాన్ అవతరణ, దాని ఫలితము. యిప్పుడు రెండు దేశాలు సామ్యవాదుల హస్తగతమౌనేమోనని భయపడుచున్నవి. కేరళ, బెంగాల్ రాష్ట్రాలలో సామ్యవాదుల అధికారమున్నది. బెంగాల్‌లో రక్తపాతం విస్తారంగా కూడ జరిగినది.

మహాత్మగాంధీ యిలాగన్నారు :— "మనము యితరులతో స్నేహబాంధవ్యము కలిగియుండకపోతే, ఒకరితో నొకరికి సత్సంబంధాలు లేకపోతే యిక్కడి, లేక పాకిస్తాన్ ముస్లింలకో కాని మరి ప్రపంచములో ఎక్కడి వారిలోనైనా, హిందూదేశము మన ఆధీనము తప్పి, పరహస్తగతమొందుటకు సందేహములేదు. అప్పుడు మనమే కాక పాకిస్తాన్ కూడ దాసత్వములోకి పోతుంది. మనము సాధించిన స్వాతంత్ర్యము పోతుంది. యిది భవిష్యత్కాల దృష్యము.

గాంధీగారి ప్రవచనము నిజమనిపిస్తుంది. భారతదేశముకు, పాకిస్తానుకు, మైత్రికుదరలేదు. యింకా స్నేహమేర్పడలేదు. వీరిద్దరిని ఏ(ర)చైనా, రష్యా ఆకర్షిస్తు, ఉపస్పరిస్తున్నవి మత ఉన్మత్తతకులోనై పలువురు ప్రాణనష్టము జెందినారు. స్వాతంత్రసమరమున త్యాగముచేసిన త్యాగము ఏమయినట్లు ?

పూర్వపు పరిస్థితులకన్నా రానున్న పరిస్థితులు మరి భయంకరముగా తయారగుచున్నవి. నైజీరియా స్వాతంత్ర్యానికి చేసిన పోరాటం చేకూర్చిన మేలేమిటి? బ్రిటిష్ పరిపాలనమీద ఎన్నియో నేరములు స్థాపించబడినవి ? మరిలక్షలాది బైయఫ్రాలవధ సంగతేమిటి? స్వాతంత్ర్యమునే చూచుకొన్నారు. కాని నల్లవారైనా? బైయఫ్రా వారివధ ఎన్నిక చేయలేదు. ఆలాగుననే ఇబోస్‌వారు పోరాడి స్వాతంత్ర్యము సంపాదించిన తరువాత, నల్లవారు తమ సహోదరులనే చంపి, పస్తులుంచి హింసించినారు.

గనుక నీ జీవితాన్ని ఆదర్శులకు అంకితము చేసుకొనక ముందు ఆదర్శములను బాగుగా పరీక్షించవలయును. రాజకీయాలలో నాకేమి ప్రవీణతలేదు. రాజకీయ సంగతులను నిశ్చయించుటకు నాకేమాత్రము యిష్టములేదు. కాని ఒకటి మాత్రము నిజము. అతివాదులు కాని మితవాదులు, కాని దుమారములేపు వీరందరు ప్రజలకు ఏ శ్రేయస్కరమైన చిన్న సంగతి సహాయం చేయలేదు. వట్టిమాటల గారడియే తప్ప చెప్పుకొనదగు దేమిలేదు.

ఫ్రేడిక్ డగ్లస్ అను క్రైస్తవుడు 58 సంవత్సరములు బెంగాళ్ బురద ప్రాంతములో గొప్ప సేవ చేసినాడు. ఆలాగుననే సోలోమోను దీవులలో చార్లస్ ఫాక్స్‌గారు 60 సంవత్సరములు సేవ చేసినారు. కేవలము నినాదాలు సమ్మెలు, ఘేరావులు మేలుచేయలేవు. వారు సేవ చేసినారు.

వైద్యశాలలు, పాఠశాలలు, అనాధాశ్రయాలు యివన్ని నిదానముగ ఆలోచించి, ఓర్పుతో సేవ చేయడము ద్వార వచ్చిన ఫలితాలు.

డెవిల్స్ దీవిలో అపఖ్యాతిగాంచిన ఏకాంత చెరసాలను రూపుమాపుటకు రక్షణసైన్యపు చార్లెస్‌పిన్ గారు 18 సంవత్సరములు కృషి సల్పినారు.

విక్లిఫ్ బైబిల్ తర్జుమా సంస్థకు చెందిన టవన్ సిండీగారు గౌతమాలలోని అటవిక తెగవారితో, చీమలనుతిని, అచ్చట పాఠశాలలు, దవఖానలు తెరచి, ముద్రలయశాల వలన అక్కడి ప్రజలలో విద్యాభ్యాసము ప్రబల చేసినారు. యింకా ఎన్నియో దేవుని సంఘములు స్థాపించినారు.

మెక్సికోలోని జెల్టల్‌యనబడు అనాగరిక తెగవారిని నాగరీతకు నడపడానికి "మరి యన్న లోక్" ఎంతో కృషి చేసినారు.

నీవు ప్రపంచములో వున్న దారిద్రమనెడి పెద్ద సమస్యను గూర్చి చింతిస్తు, దాని నిర్మూలనకై కుతూహల పడుచున్నవని నేను గ్రహిస్తున్నాను. ఒకవేళ మనము అందరిని ధనవంతులనుగా చేయడములో కృతార్థులైనామనుకో. అప్పుడు వారందరు సంతోషముగా నుందురా?

నాగరీకగల ప్రపంచములోని చాలదేశాలలో బీదలు కాక, సుఖ, భోగ, భాగ్యాలతోను వస్తు వాహనాదులతోనువున్నను, ఎందరో ఆత్మహత్య చేసికొనుచున్నారు. గత సంవత్సరము 30. లక్షల మనుష్యులు ఆత్మహత్య ప్రయత్నముచేసినారు.

నేను కూడ కడు బీదవాడనై — 14 సంవత్సరములు కమ్యూనిష్టుల చెరసాలలో బంధింపబడి హింసింపబడితిని, ఆకలితో దెబ్బలు తినుచున్నను సంతోషముగ నుంటిని

దరిద్రానికి విరుద్ధముగా పోరాటం సాగిస్తున్నప్పుడు వేరొక ఘనమైన విషయము గుర్తించుకోవాలి. వస్తు సంపదకంటె గొప్పదైన పరమ విలువలున్నవి. దేవునిని తెలసికొనుట. నిత్యజీవము సంపాదించుట. క్రీస్తు ప్రభువును నీ స్నేహితునిగా చేసికొనుట, స్థూలమైన సమస్యలకన్న ప్రాదాన్యమైనవి.

నీవు ఆలోచన స్వేచ్ఛకై పోరాడి ప్రజోప ద్రవ క్రూర ప్రభుత్వము తొలగించ నిష్టపడుచున్నావు. ఆలోచించడానికి నీకు స్వాతంత్ర్యమున్నది. దినమున కెన్ని గంటలు నీవు ఆలోచేస్తావు. ఒక గంట మాత్రేదేముందు. వ్రాయకముందు ఎంతకాలము నీవు యోచిస్తావు?

క్రీస్తు ప్రభువు విధించిన ఆత్మీయ ఖాద్యతలు లేకుంటే అది ఎంతటి వ్యర్థమో తెలిసికొన్నావా?

క్రీస్తు సంఘము యుక్తమయినది, నీకు నినాధాలు నేర్పదు. నీకు ఆలోచించటము నేర్పుతుంది. పరిశుద్ధ గ్రంథమయిన బైబిల్‌లో పౌలను భక్తుడు చెప్పునదేమనగా, మీ మనస్సులను నూతన పర్చుచు మార్పు జెందుడి. మనలో కొందరికి మనస్సు మార్పు అవసరములేకయే మన యిష్టప్రకారమే నడచుకొనుచు అవివాద ఆచారుడు చెప్పినవి కొన్ని అంగీకరించక చేయుచున్నాము. మనః పూర్వక ఆలోచన క్రీస్తులోని విశ్వాసతకు నిన్ను నడుపును. నూతనమయిన మనసుతో నీవు సమాజానికి చాల అక్కరగలవానివి కాగలవు.

అప్పుడే నీ జీవితము కార్య సార్థకమయిన ఖూరుని పోలియుండును. విప్లవవాదులందరు వారి ఆశయాలకై పాటుపడి, చత్తురు. కాని దానివలన వారు సార్థక ఖూరులు కాలేరు. వారు పాటుపడినదానికి భిన్నమయిన పేరు సంపాదింతురు. ధైర్యముగా పోరాడి సామ్యవాద సమాజము స్థాపించెదరు. కాని

అందులో శూరత్వానికి తావులేదు. పరాక్రమం, శూరత్వం, అందున కఠినంగా నిషేదింపబడినవి. దాసత్వమే అందుండును.

సోవియట్‌లోని సామ్యవాద రచయితల గూర్చి తలంచండి. ఒకవేళ ప్రభుత్వ ఆలోచనలకు భిన్నంగా ఆలోచించి వ్రాస్తే వారి గతి ఏమవుతుందో? దానికి ప్రతిఫలంగా వారు చెరసాలలలో కూర్చుంటారు. దేశ బహిష్కరణ పొందుతారు.

స్వాతంత్ర యోధులు, క్రైస్తవులును వారి నమ్మకాలకు, నిలబడినట్లయితే వారు కూడా చెరసాల పాలే! వారే పరాక్రమవంతులు, శూరులు, వీరులు. ఈలాటి సమాజమును నిర్మించి, అందున స్వాతంత్ర ఆలోచనపరులను ఖైదీలనుగా చేసిన విప్లవవాదులు వీరులుకారు. వీరంగా లక్షసాధనకై పోరాడి అపకీర్తి పాలైనారు. నిజమయిన వీరుడెవరనగా మనస్సును స్వాధీన మందుంచి, తన దురాశలను, కామ క్రోధాధీలను జయించి, తన్ను తాను త్యజించుకొని, తన సృష్టికర్తతో ఏకమయినవాడే!

దైవ సంబంధముతో కలిగే బలమే, మానవులను అభివృద్ధి మార్గములోనికి నడిపించును. నీవు దేవునిని, మానవాళిని ప్రేమిస్తే, నీకు ముందు ఎంతో సేవయున్నది. ప్రేమతో సేవచేయడము దైవ సంకల్పం చిత్తము.

మీతోపరిచయం నాకొక భాగ్యం.
రిచర్డ్ వుమ్‌బ్రాండ్
(RICHARD WURMBRAND)



# రిచర్డ్ వుమ్‌బ్రాండ్
## (Bro. Richard Wurmbrand)

G. P. BEN-HUR
(B. Sc., G. Th.)

సహో. రిచర్డు వుమ్‌బ్రాండ్‌గారు ప్రపంచ ప్రసిద్ధులైన క్రైస్తవ నాయకులలో ఒకరు. గొప్పబోధకులు మరియు అనుభవపూర్వకమైన గ్రంధాలు రచించినవారు. రొమేనియా (Rumania) లోని యూదమతస్తులు నిష్టగల యూదమతస్తులైనను, యౌవన ప్రాయమందున నాస్తికునిగా నుండి, మార్క్సిస్ట్ (Marxist) యని చెప్పుకొనెడివారు. తర్వాత ఒక క్రైస్తవ వడ్రంగి యొక్క ప్రార్థనపూర్వక సేవ ద్వారా క్రీస్తు ప్రేమలోకి నడిపింపబడి, నిజక్రైస్తవులుగా మార్చబడిరి.

తమ జీవితాన్ని దైవసేవకై అంకితము గావించి, బుచరెస్ట్ సత్యవెధ కళాశాలలో (Buchrest Seminary) అధ్యాపకులుగా నుండిరి. కాని 1945 వ సంవత్సరమున సామ్యవాదులు ఆ దేశాన్ని స్వాధీనపర్చుకొని క్రైస్తవులనందరిని చెరసాలలో పడవేసిరి. వారిలో వుమ్‌బ్రాండ్ గారును 14 సంవత్సరాలు చెరసాలలో నానాహింసలు, బాదలుపడి, క్రీస్తుసాక్షులుగా నిలిచిరి. యిట్లు వారు అక్కడి నాస్తికులకు క్రీస్తు ప్రేమను చాటిరి. క్రైస్తవ సంఘమును విపరీతముగ సామ్యవాదులు అణిచివేసి, సువార్తను కచ్చితముగ నిషేధించిరి. అయినను వీరు రహస్యముగా క్రీస్తు ప్రేమ సువార్తను అందించుచుండిరి. అందుకు రెండవమారు అనగా 1948 లో వీరిని, వారి సతీమణిని (Sabina Wurmbrand కూడ చెరలో వేసి, బహుక్రూరంగా హింసించిరి.

మూడవమారు ఖైదులో వేసినప్పుడు, 1965 లో వీరిని కొందరు క్రైస్తవ సహోదరులు క్రమధనముగ $ (10,000 _ 00) రూ. 75,000/- రుమేనియా కమ్యూనిస్టు ప్రభుత్వాని కొనగి, విడుదల చేయించిరి.

వీరిప్పుడు సామ్యవాదదేశాలలోని (Iron Curtain & Bamboo curtian వారికి, క్రైస్తవులకు వేదవాక్యగ్రంథములను, పుస్తకములను పంపుచు, సహాయము చేయుచున్నారు. యిది చాలశ్రమతో అపాయముతో కూడిన సేవ. అయినను వీరు వెరయక, క్రీస్తుశిలువలో చూపిన ప్రేమకై త్యాగముతో దేవుని సేవ చేయుచున్నారు. క్రీస్తుప్రేమనుండి ఎడబాపునది ఏది ?

వీరు తమ శరీరముపై ఎన్నియో గాయాలను పొందియున్నారు. అవి చూచుటకు నాకు తరుణము గలుగుట నిజముగా అదృష్టకరము. ఆ గాయములన్ని క్రీస్తు యేసు ప్రేమకు చిహ్నములు. వీరిని ఆధునిక పౌలని సంబోదించుట (Modern Paul) అతిశయోక్తి కానేరదు.

వీరు చేయుచున్న దివ్యసేవ నిమిత్తము వారి కుటుంబము నిమిత్తము, మనము ప్రార్థించుట ఎంతయో యుక్తమైనది.

క్రీస్తునందు మీ
—అనువాదకుడు.

# RICHARD WURMBRAND



Once I was a Communist
Lord Jesus saved me
from all my sins
Evang. G. I. Prabhudas

By G.I. PRABHUDAS
(Converted Communist top rank Leader was with
Bro. Richard Wurmbrand at New Delhi.)

The Brother Richard Wurmbrand is a Romanian Lutheran minister who was held as a prisoner for fourteen years. Wurmbrand, a widely known Christian leader, author and educator in his fatherland as well as throughout the world, taught Old Testrment history in the seminary in Bucharest before the Communist takeover, In 1945, following the Communist seizure of Romania, Wurmbrand began secret, 'undergronnd' ministry both to captive Romanians and to Soviet soldiers in the invasion force.

Arrested in 1948, he was committed to prison where, according to his testimony before the U. S. Internal Security Subcommittee in May, 1966, he served three years in solitary confinement and fiive additional years in "mass" cells, during which time he was subjected to medieval tortures. As proof of these tortures, he bared his body above the waist, where committee members viewed more than a dozen of his Communist-inflicted scars.

His wife, Sabina Wurmbrand, was also arrested in 1948 and separately imprisoned for three years, during which time she served as a slave laborer on the never-completed Danube Canel.

Following his 1957 release. Wurmbrand resumed his underground work; rearrested in 1959, he was sentenced to 25 years in prison. A general amnesty 1964 again brought his release and resumption of his underground work. Finally, in 1965, in great danger of a third arrest and imprisonment, he was "ransomed" out of Romania by Christian friends in Norway, who paid $ 10,000 (Rs. 75,000) to the Romanian Communist authorities for his release.

# THE POWER OF CHRIST



By RICHARD WURMBRAND

(This sermon was taken from cassettee tape, recorded on the 4 th October 1970 in Mavalankar Auditorium, when Bro. Richard Wurmbrand addressed his presidential speach in the first anniversary of "The Voice of the Martyrs" at New Delhi, India...)

Dear brothern, dear sisters and very beloved childern it is a great joy to be in India, I have prayed much for your country and your people. I have seen Christians in Communist prisons. I have seen them bound with fifty bounds chains at their feet, hungry and beaten. Every night they prayed for India. I did not know at that time, that, the childern of India are so beautiful. I have not seen yet one single ugly Indian child. And I am very happy that the prayers have been answered. I am happy to be among you. God bless you !

And now my God bless you all. My God bless your pretty children, your churches, and your faithful pastors. May God bless your Government. May God bless your wonderful country with an old history, which has brought much to the culture of the world. May God keep your country free of the evils of communism. God bless you all. Amen.

THE GREAT RICHARD WURMBRAND PUBLICATIONS

FIRST EDITION 10,000 Books

*BRANCH*:- FOR TELUGU VERSION HYDERABAD-INDIA.

వెల : ఒకరూపాయి

**Price : Re. 1/-**

*Copies can be had from:-* G. I. PRABHUDAS

ప్రతులకు :-

Telugu Version - Director

~~554 Gunfoundry, Hyderabad~~-1. A.P. INDIA.

*Evang G. I. Prabhudas*
*India Tourist for Christ*
*89 Gadwal House Nampally*
*Hyderabad-500001.* INDIA.

'Why Am I A Revolutionist?" by Richard Wurmbrand.

(CONTEMPORARY PAUL)